# యువ విభాగము - దివ్య దర్పణ్ గ్రూపు

# మార్చి, 2016 మాసమునకు పురుషార్థం పాయింట్లు

**<u>మార్చి మాసమునకు చార్టు :</u>**

**లక్ష్యము** – ఫస్ట్ క్లాసును పొందడానికి సహజ సాధనము – సంపూర్ణ పవిత్రత.

బాప్‌దాదా మహావాక్యాలు – "ఫస్ట్ క్లాసును పొందడానికి సహజ సాధనము – నేను ఉన్నదే వాస్తవికంగా పవిత్ర ఆత్మను, అనాది ఆది కాలాలలో నేను పవిత్ర స్వరూపమును. అపవిత్రత కృత్రిమమైనది, వాస్తవమైనది కాదు. శూద్రులు ఇచ్చినది. శూద్రుల వస్తువును బ్రాహ్మణులు ఉపయోగించలేరు. నేను అనాది ఆది కాలాలలో నేను పవిత్ర ఆత్మను అన్న ఒక్క సంకల్పం చెయ్యండి. వాస్తవాన్ని రియలైజ్ అవ్వండి".

మరి రండి, మనం సంపూర్ణ పవిత్రతను ధారణ చేసి ఫస్ట్ క్లాస్‌లోకి వెళ్దాం మరియు ప్రపంచాన్ని ఫస్ట్ క్లాసుగా చేద్దాం.

**<u>విధి:</u>**

| **వారము** | **దివ్య దర్పణ్ యొక్క పురుషార్థము** |
|---|---|
| మొదటి | ఆత్మిక స్మృతి |
| రెండవ | ఆత్మిక దృష్టి |
| మూడవ | ఆత్మిక వృత్తి |
| నాల్గవ | ఆత్మిక కృతి |

ప్రతి వారానికి ఏ లక్ష్యమైతే ఇవ్వబడిందో దాని గురించి మురళీల నుండి పాయింట్లను తీసి రోజంతా వాటిపై అటెన్షన్ పెట్టి పురుషార్థం చేస్తూ అభ్యాసం/చింతన చెయ్యాలి. రోజూ రాత్రి కనీసం 10 లైన్లు పుస్తకంలో వ్రాయండి.

❖ **ప్రత్యేక యాక్టివిటీ:** నెలలోని మొదటి ఆదివారం యువతీయువకులకు మరియు దివ్యదర్పణ్ చార్టును నింపే సోదరీసోదరులకు ఈ క్రింది వర్క్‌షాపును పెట్టండి.

1. సంపూర్ణ పవిత్రత అంటే ఏమిటి?
2. సంపూర్ణ పవిత్రతను ధారణ చేసుకునే విధి ఏమిటి?
3. సంపూర్ణ పవిత్రతతో కలిగే ప్రాప్తులు ఏమిటి?
4. యాక్షన్ ప్లాన్‌ను తయారు చెయ్యండి.

❖ ఫ్రేమ్‌బుక్‌లో పైన నాలుగు వరుసలలో ఈ క్రింద ఇచ్చిన పాయింట్లను వ్రాసుకుని వాటి పరిణామమును ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు వ్రాయండి:

1. గుడ్‌మార్నింగ్ – 3.30
2. అమృతవేళ – 3.30 నుండి 4.45వరకు, బాబా గదిలో
3. వ్యాయామం/ఉదయపు నడక – చేసాను
4. ట్రాఫిక్ కంట్రోల్ – 5
5. మురళి క్లాసు – క్లాసులో విన్నాను
6. అవ్యక్త మురళి చదివానా – చదివాను
7. స్వమాన స్మృతి – చాలా బాగుంది
8. సాయం సంధ్యా యోగము – చేసాను
9. సంపూర్ణ పవిత్రత – 60%
10. గుడ్ నైట్ – రా॥ 9.30

❖ ఈ మాసము మనం విశేషంగా క్రింద ఇచ్చిన రెండు మర్యాదల కంకణాన్ని ధరిద్దాము:

1. ఎవ్వరి శరీరాలను చూడకుండా జ్యోతిబిందు ఆత్మనే చూస్తాను.
2. శుద్ధ సంకల్పాలు అనే ఆహారాన్నే ధారణ చేస్తాను.

- **అభ్యాసము:** ప్రతి గంట అభ్యాసం చేద్దాం - నేను ఉన్నదే వాస్తవికంగా పవిత్ర ఆత్మను, నా అనాది ఆది కాలాలలో నేను పవిత్ర స్వరూపము.
- దివ్య దర్పణ్‌లోని విశేష అభ్యాసంతో పాటు ఫ్రేమ్ బుక్‌లో ఈనాటి మురళి తర్వాత కనీసం 21 సార్లు ఈనాటి స్వమానాన్ని వ్రాయాలి లేక దాని గురించి చింతన చేసి 10 పాయింట్లు వ్రాయాలి, దానికి సంబంధించి ఏదైనా అనుభవం ఉంటే దానిని తప్పక వ్రాయాలి.

| **వారము** | **స్వమానము** |
|---|---|
| మొదటి | నేను ఆత్మను పరమ పవిత్రుడను |
| రెండవ | నేను ఆత్మను పవిత్ర నక్షత్రమును |
| మూడవ | నేను ఆత్మను పవిత్రతా అవతారమును |
| నాల్గవ | నేను ఆత్మను పవిత్ర దేవాత్మను |

❖ ప్రతి మాసములోని ప్రథమ వారంలో ఈ క్రింద ఇచ్చిన పోస్ట్‌కార్డును వ్రాసి మహాదేవనగర్, యువ విభాగ కార్యాలయానికి పంపగలరు. ఒకవేళ మీరు మర్యాదా పురుషోత్తమ గ్రూపులో చేరదల్చుకుంటే పోస్ట్‌కార్డుపై తప్పక వ్రాసి పంపండి :-

పేరు:___________ సెంటరు పేరు:__________ DiDarNo:_______

| | |
|---|---|
| గుడ్ మార్నింగ్ - 90% | అమృతవేళ-75% |
| వ్యాయామము/ఉదయపు నడక - 80% | ట్రాఫిక్ కంట్రోల్ - 90% |
| మురళి క్లాసు - 90% | సాయం సంధ్యా యోగము - 80% |
| స్వమాన స్మృతి - 75% | అవ్యక్త మురళి చదివానా - 80% |
| సంపూర్ణ పవిత్రత - 60% | గుడ్ నైట్ - 95% |

చార్టు - OK లేక ~~OK~~ __________ టీచరు సంతకం

నేను మర్యాద పురుషోత్తమ గ్రూపులో చేరదల్చుకున్నాను.

Phone No: (079) 26444415, 26460944 Email: bkyouthwing@gmail.com Website: www.bkyouth.org